ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

17.7.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 42 | పేజీలు : 15 Pages : 15 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## టీబీజీకేఎస్ ఇన్‌చార్జిగా కొప్పుల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కేటీఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బీఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం

03



## తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్

### ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

జలశక్తి సమావేశంలో కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గోదావరి,కృష్ణా జలాలపై వివాదాలపై పరిష్కరించేలా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. కేంద్రం ఆధ్వర్యంలో జలవివాదాల పరిష్కార కమిటీని కేంద్రం నియమిస్తుంది. ఈ నెల 21లోగా కమిటీ ఏర్పాటు కానుంది. హైదరాబాద్‌లోని గోదావరి నది బోర్డు,అమరావతిలోనే కృష్ణానది బోర్డు ఉండేలా నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు రిజర్వయార్ల ప్లో నీటి లెక్కలను గుర్తించేలా టెలిమెట్రీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చేలా కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

**న్యూఢిల్లీ, జూలై 16:** తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు..

మిగతా 2 లో



## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



## బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

.. 2లో



## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేల్చిన పోలీసులు
- ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్

04



## నిధులు రాహుల్‌కు నీళ్లు బాబుకు

- బూడిద తెలంగాణ ప్రజలకు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ వ్యంగ్య విమర్శలు

02



## ఇక మధ్యాహ్నం వేళల్లోనూ..

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

02



## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఖరారు
- రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు
- 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

02



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

02



## ఉరిశిక్ష పడి తీరాల్సిందే

- నిమిష కేసులో కొత్త మలుపు
- బ్లడ్‌మనీకి అంగీకరించేది లేదన్న మృతుడి సోదరుడు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి

04

## కాళేశ్వరంలో అవినీతి జలగలు

- ఏసీబీ దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఈడి



**హైదరాబాద్,జూలై 16 :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఏసీబీ దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది.

మిగతా 4 లో



## దసరా నాటికి ఉప్పల్ ఫ్లైఓవర్

- పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

03

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఏసీబీ వలలో పీఆర్ సీఈ

**రూ. 50వేల లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత**



**హైదరాబాద్, జూలై 16:** తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు- పొడిగిచింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు- కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు

**బూడిద తెలంగాణ ప్రజలకు.. ఎక్స్ వేదికగా కేటీఆర్ వ్యంగ్య విమర్శలు**



**హైదరాబాద్, జూలై 16:** న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో...ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టు-కో.. ఒక్క బొట్టు- నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీ-ఆర్ ఘాటు-గా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటు-న్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

**హైదరాబాద్, జూలై 16:** తెలంగాణ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది. లబ్ధిదారులకు చెందాల్సిన వీటిని వీరు తమ ఖాతాల్లోకి మళ్లించారు.

# మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ఆకస్మిక తనిఖీలు చేపడతామన్న ట్రాఫిక్ డిసిపి**

**హైదరాబాద్,జూలై16 :** హైదరాబాద్‌లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల విషయంలో మరింత స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. మధ్యాహ్నం కూడా తనిఖీలు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ తెలిపారు. ఇకనుంచి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో ప్రజలు ఉన్నారు.. ఇక నుంచి డేటైమ్‌లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ బస్ డ్రైవర్ లు మద్యం సేవించి పట్టుబడటం ఆందోళన కలిగించిందని అన్నారు. 35 మంది స్కూల్ బస్ డ్రైవర్లు పట్టపగలు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకడం షాక్‌కి గురి చేసిందని అన్నారు. బస్, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు- గుర్తించినట్లు చెప్పారు. ఉదయం వేళల్లో స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వ్యాన్, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నడపటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని.. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రుల్లోనే కాదు.. ఉదయం కూడా కొన్ని ఏరియాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని భావించినట్లు చెప్పారు. మైనర్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు.మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు-.. 2800 వాహనాల వెహికిల్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసేందుకు ట్రాన్స్ పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు- చెప్పారు.



# తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు.




కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు- కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ధి చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.



# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జూలై 16:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# బనకచర్లపై చర్చ జరగలేదంటారా ?

**రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు**



**హైదరాబాద్, జూలై 16:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రభంజన్ మృతికి కేసీఆర్ సంతాపం



**హైదరాబాద్, జూలై 16:** తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా పూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

**ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఖరారు**

**రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు**

**566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు**


**హైదరాబాద్, జూలై 16:** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ,




మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు




**పెద్దపల్లి, జూలై 16:** మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు-చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు- ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.

# రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు



- 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట
- 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం
- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జూలై 16:** 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారు. గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## టీబీజీకేఎస్ ఇన్‌చార్జిగా కొప్పుల



**హైదరాబాద్,జూలై16 :** బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్ఏలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు-అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు-ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.



# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

## పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, జూలై 16:** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.



# సవాళ్లు విసరడం.. పారిపోవడం రేవంత్ నైజం

## ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు


## దళిత బంధు సాధనసమితి సమావేశంలో కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్, జూలై 16:** చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

# జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా

## ప్రధాని మోడీకి కాంగ్రెస్ నేతల లేఖ

**న్యూఢిల్లీ,జూలై16 :** జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాంవ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్య్ర భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు. శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లు-గానే ఈ హామీ నిలబెట్టు-కుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.





# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం!

సంపాదకీయం

దొడ్డిదారిన దోపిడీ చేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్డిఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే.. కేంద్రం తందానా అంటోంది. కారణం.. బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చేస్తున్నారు. మోడీ, అమిత్ షా కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదింపులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించినవే. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు–ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు– ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు– దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మి నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# ఉరిశిక్ష పడి తీరాల్సిందే

- నిమిష కేసులో కొత్త మలుపు
- బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
- న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
- ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



**న్యూఢిల్లీ, జూలై 16:** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కోట్లు) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# కాళేశ్వరంలో అవినీతి జలగలు

- ఏసీబీ దాడులతో పట్టుబడుతున్న అధికారులు
- అవినీతిపై దృష్టి సారించిన ఈడి




**హైదరాబాద్,జూలై 16 :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. ఏసీబీ దాడులతో ఒక్కొక్కరి బాగోతం బయటపడుతోంది. అక్రమంగా వందల కోట్లు దిగమింగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ–దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ఎ÷–లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ మురళీధర్ రావు, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టు–బడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు. క్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ఎ÷–లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టు–బడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. మాజీ ఇంజనీర్–ఇన్–చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటు–న్నారు. ఏసీబీ ఏప్రిల్‌లో ఆయనను అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు– వంటి ఆస్తులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అక్రమ లావాదేవీల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు– ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మొదటిసారిగా ఈడీ నగదు లావాదేవీలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టు నిధులను అక్రమంగా సొంత కంపెనీల్లో, విదేశీ ఖర్చుల్లో పెట్టు–బడులుగా మళ్లించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.

# ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు

## బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేల్చిన పోలీసులు

## ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడి అరెస్ట్

**న్యూఢిల్లీ, జూలై 16 :**దేశ రాజధాని ఢిల్లీలో పలు స్కూళ్లకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఐదు ప్రైవేట్ స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం కలకలం రేపింది . దీంతో అధికారులు వేగంగా స్కూళ్లను ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున భద్రతా తనిఖీలు చేపట్టారు అధికారులు. ఢిల్లీలోని స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం ఇది వరుసగా మూడో రోజు కాగా.. ఇప్పటిదాకా వచ్చిన బెదిరింపులు అన్నీ ఫేక్ అని పోలీసులు తేల్చారు. ఫేక్ బెదిరింపులకు పాల్పడ్డ 12 ఏళ్ళ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం వేరువేరు సమయాల్లో 5 స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలిపారు అధికారులు. ఉదయం 5 :26 గంటలకు ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్ కి బెదిరింపులు వచ్చాయని.. ఆ తర్వాత 6: 30 గంటలకు వసంత్ కుంజ్ లోని వసంత్ వ్యాలీ స్కూల్ కి, 8 : 12 గంటలకు హౌజ్ ఖాస్ లోని మదర్ ఇంటర్నేషనల్ స్కూల్ కి, 8: 11 నిమిషాలకు వెస్ట్ విహార్ లోని రిచ్ మాండ్ స్కూల్ కి బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు– తెలిపారు అధికారులు. విషయం తెలుసుకున్న వెంటనే స్కూళ్లకు చేరుకున్న భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారని.. ఎక్కడా కూడా అనుమానాస్పద వస్తువులు లభించలేదని స్పష్టం చేశారు అధికారులు. ఈ క్రమంలో ముందు జాగ్రత్త చర్యగా పలు స్కూళ్లకు సెలవు ప్రకటించాయి యాజమాన్యాలు. మొత్తం మీద, ఇటీవల కాలంలో ఢిల్లీలోని తొమ్మిది పాఠశాలలకు ఇటు–వంటి పది బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్లు– తెలిపారు అధికారులు. స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ మెయిల్స్ అన్ని ఫేక్ అని తేల్చిన అధికారులు అనుమానాస్పద వస్తువులేవి లభించలేదని స్పష్టం చేశారు.



# ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

## పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి

## ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూలై 16 :**ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు. మే 10 నుంచి ట్రంప్ భారత్ పాక్ మధ్య సయోధ్య కుదిర్చినట్లు– సోషల్ మీడియాలో ప్రకటిస్తూ వస్తున్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన


**న్యూఢిల్లీ, జూలై 16:** మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది.శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్– కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 17 జూలై 2025 హైదరాబాద్







# అధ్యక్షా..

# ఆయన చాలా 'మంచోడు'!

కాకపోతే 'నొక్కేసిన' సంఘం డబ్బులు ఎగ్గొడతాడంతే.!

## సొమ్ము రికవరీ చేయమంటే మొండికేస్తడు

రూ.10 లక్షలైనా ఖర్చుపెడతా కానీ మీకివ్వనంటాడు

## 'అందరినీ మేనేజ్' చేసేస్తాడు


'పరిధి దాటి' దూరపు పోలీసులచే బెదిరించేలా కుట్ర పన్నుతాడు


'బొక్కలు వేస్తే కుక్కలు రావా..'? అంటూ డబ్బహంకారంతో తూలనాడుతాడు

ఇవీ 'మెట్‌పల్లి' విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మాజీ అధ్యక్షుల వారి లీలలు

నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)

'కొడిమ్యాల వెంకట స్వామి'.. మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మాజీ అధ్యక్షుల వారు నిజానికి చాలా మంచోడు.! ఆయనకున్న 'డబ్బు-పరపతి'తో ఉత్తిగనే 'అధ్యక్షుడై'పోతాడు.! నెలకోసారి 'తోటి సంఘ సభ్యులకు' కడుపు నిండా 'జబర్దస్త్ దావత్'లిస్తాడు.. సొంత ఖర్చులతో.! అలా ఓ మూడు వరుస దావత్ లిచ్చి.. దావత్ మాంచి రంజుమీదుండగా.. 'ఏరా.. బొక్కలు వేస్తే కుక్కలు రావా'.. అంటూ హేళనగా మాట్లాడుతారు.! సంఘం 'అభివృద్ధి' కోసం చేసే 'ఖర్చు-బిల్లుల' రూపంలో అడిగితే 'దావత్'లిచ్చి నోరుమూయిస్తారు.! ఇలాంటి సూటిపోటి మాటలు.. చులకన భావపు వేధింపులతో లోకంతో బంధం 'శాశ్వతంగా' తెంచుకునేలా ఉసిగొల్పుతారు. ఆ తర్వాత 'నయానో-భయానో' కుటుంబ సభ్యులను 'సెంటిమెంటు'తో 'ఆయింట్‌మెంట్' పూస్తూ లక్షలు ఖర్చుపెట్టి నిలువనీడను కల్పిస్తాడు 'మహానుభావుడు'.! తన 'అధ్యక్ష-పరిపాలన'లో యథాలాపంగా 'ఖర్చుపెట్టిన' సంఘం డబ్బులు పాలన ముగిసినంక అడిగితే మొహంచాటేస్తడు.! గట్టిగా అడిగితే 'కాయిదం రాసిస్తడు'.! గడువు ముగిసినా 'ఏవయ్యా..'? సొమ్ములంటే.. పరిధి దాటిపోయి 'తనకు పరిచయమున్న-పోలీసు'లకు చెప్పి వేధింపులకు గురి చేస్తారు.! అవసరమైతే రూ.10 లక్షలైనా 'లంచాలు' పోసి ఎగ్గొడతా కానీ.. ఏం పీకిడ్వను.. మీ దిక్కున్నచోట చెప్పుకోండి.. అంటూ బెదిరింపులకు పాల్పడతాడు.! 'నొక్కేసిన సొమ్ము' తిరిగిస్తే తాను 'దొంగ'గా ముద్రపడతానని 'ఈగో'కు వెళతాడు.! తాను.. నొక్కేసిన దానికంటే ఎక్కువ ఖర్చుపెడుతూ సంఘం సభ్యులను ముప్పుతిప్పలు పెడుతుండడంతో 'ఆ-మంచి అధ్యక్షుల' వారి కుట్రలు భరించలేక సంఘ సభ్యులు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.!




LEGAL NOTICE

## పోలీసులనాశ్రయించిన సంఘం

తాను వాడేసుకున్న సంఘం డబ్బులను తిరిగి ఇచ్చేస్తానని రాసిచ్చిన 'హామీ పత్రం' ప్రకారం డబ్బులు వసూలు కోసం వెళితే 6 నెలలుగా కాలి చెప్పులే కాదు.. కాళ్లు అరిగేలా తిరిగినా చెల్లించడంలేదని.. ఆయన తర్వాత అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న పులిమామిడి చంద్రయ్య మెట్ పల్లి పోలీసులను ఆశ్రయించారు. హామీ పత్రం రాసిచ్చిన వెంకట స్వామి.. అంజయ్యను ఇంటికి వెళ్లి అడిగితే.. మా ఇంటికే వచ్చి అడుగుతారా? మీకెంత ధైర్యం.. మీ అందరి సంగతి చెబుతా.. మీ మీద పోలీసు కేసు పెడతానంటూ బెదిరిస్తున్నారని పేర్కొంటూ 2025 జనవరి 29న మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌లోసంఘం తరపున ఫిర్యాదు చేశారు.

## తమ ఫిర్యాదును కాదని.. అతని ఫిర్యాదు ప్రకారం కేసు

సంఘం డబ్బులు 'నొక్కేసాడు' తిరిగి ఇప్పించండి.. అంని మెట్ పల్లి పోలీసులను తాము తొలుత ఆశ్రయిస్తే.. అవతలివారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సింది పోయి.. తమపైనే 'దాడి చేశారని' కేసు పెట్టడం ఎంతవరకు కరెక్టని 2025 ఫిబ్రవరి 18న జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ను సంఘం సభ్యులు ఆశ్రయించారు. తమ ఫిర్యాదు ప్రకారం అతనిపై కేసు నమోదు చేసి, తమకు న్యాయం చేయాలని, సంఘానికి రావాల్సిన డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు.

## లీగల్ నోటీసు ఇస్తే.. మరో కుట్ర

సంఘం డబ్బులు సొంతానికి వాడుకోవడమే గాకుండా సంఘం సభ్యులైన 320 మందిని ముప్పు తిప్పలు పెడుతూ అడిగిన పాపానికి సంఘం సభ్యులపైనే కేసు పెట్టినా స్పందించని సదరు మాజీలు వారికి సంఘం సభ్యులు 2025 మార్చి 1న లీగల్ నోటీసు కూడా ఇచ్చారు. దీంతో ఆయన ప్రతీకార చర్యలు చేపట్టారు. విచ్చలవిడిగా 'డబ్బులు ఖర్చు' పెడుతూ తనదైన శైలిలో పావులు కదుపుతూ డబ్బులు ఎగ్గొట్టేందుకు కుట్రలు పన్నుతూనే ఉన్నారు.




## జగిత్యాల పోలీసుల నుంచి పిలుపు

సదరు 'మంచోడు' ఈసారి.. తన పరిధి దాటి.. మెట్‌పల్లి ఎస్సై.. సీఐ.. డీఎస్పీని.. జగిత్యాల టౌన్ ఎస్సైని కలిసినట్టున్నరు. ఈ క్రమంలో ఆ 'టౌన్' ఎస్సై సంఘం సభ్యులను పిలిపించారు. వారికి 5 రోజుల గడువు ఇచ్చారు. వెంకట స్వామి.. అంజయ్యల జోలికి వెళ్లవద్దు.. ఆ డబ్బులు ఇంకెప్పుడూ అడగొద్దు అని 'వార్నింగ్' ఇచ్చారంటూ తాజా మాజీ అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య 'నేటి సాక్షి'తో వాపోయారు. సంఘం డబ్బులు వాడేసుకోవడమే గాక.. మళ్లీ తాను అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా 'కిడ్నాప్' చేయించాడని.. రాసిచ్చిన హామీ పత్రం ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే 'ఉల్టా' మాపైనే పోలీసు కేసు పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు తాజాగా తమ పరిధి దాటి 'జగిత్యాల-టౌన్' పోలీసులు పిలిపించడమేంటని ప్రశ్నించారు. ఇది 'సివిల్ పంచాయతీ' ఇందులో పోలీసుల జోక్యం ఏంటని చంద్రయ్య ప్రశ్నించారు. ఇందులో నూటికి నూరు శాతం 'వెంకటస్వామి' డబ్బుల రాజకీయం నడుపుతున్నారని ఆరోపించారు. అతను 'ఈగో'ల కోసం వెళుతూ సంఘం సభ్యులందరితో ఆడుకుంటూ 'పరువు' తీస్తున్నారని.. ఇలాగే చేస్తే.. తామంతా ఆందోళనబాట చేపడతామని చంద్రయ్య స్పష్టం చేశారు.!

## లెక్కల్లో 'తేడా' వచ్చిన డబ్బులే కట్టండి.!

'సంఘ భవన నిర్మాణం'నకు సంబంధించిన లెక్కలు సరైనవే కానీ..సంఘ 'ఆర్థిక లావాదేవీల'లో 'జమాఖర్చు'లే తేడా ఉన్నాయని 2024 ఏప్రిల్ 14 నాటి సమావేశం తేల్చింది.ఆ తేడా వచ్చిన రూ.2,38,000 లను సంఘానికి జమ చేయవల్సిన బాధ్యత సంఘ మాజీ కార్యదర్శి దేశరాజు.అంజయ్యదేనంటూ తీర్మానించి నెలరోజుల గడువు ఇస్తారు.!

## ఔను.. ఆ సొమ్మును చెల్లిస్తానంటూ హామీ పత్రం

మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్షులు 'పులిమామిడి చంద్రయ్య' తన కార్యవర్గంతో కలిసి మాజీ అధ్యక్షుడు 'కొడిమ్యాల వెంకటస్వామి'ని నిలదీసిన నేపథ్యంలో 'ఔను.. ఆ అవకతవకలు జరిగిన సొమ్మును తిరిగి ఇచ్చేస్తా'.. అంటూ ఒక హామీ పత్రాన్ని 2024 జూన్ 2న రాసిస్తారు. రెండు సంవత్సరాల పాటు తాను అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు కొన్ని అవకతవకలు జరిగినట్లు తాను అంగీకరిస్తున్నట్టు ఆ హామీ పత్రంలో పేర్కొన్నారు. ఈ సొమ్మును తిరిగి ఇచ్చేందుకు తనకు మూడు నెలల గడువు కోరుతూ 2023 మార్చి 25 నుంచి నూటికి రూ.2లో చొప్పున వడ్డీతో సహా కలిపి కట్టేస్తానంటూ అందులో రాసిచ్చారు. ఒకవేళ తాను గడువులోగా చెల్లించకపోతే సంఘం తీసుకునే ఏ చర్యకైనా సిద్ధమేనంటూ అదే హామీ పత్రంలో రాసివ్వడం గమనార్హం.!



# జిహెచ్ఎంలకు బదిలీలతో కూడిన పదోన్నతులు కల్పించాలి

**విద్యాశాఖ కార్యదర్శి యోగిత రానాకు టీఎస్ జిహెచ్ఎంఏ వినతి**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 16 :** జిహెచ్ఎంలకు బదిలీలతో కూడిన పదోన్నతులు కల్పించాలని మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన విద్యాశాఖ కార్యదర్శి యోగిత రానాకు బుధవారం తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా శాఖ తరపున వినతి పత్రం సమర్పించారు. అలాగే పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను గత ఏడాది మాదిరిగానే ఏర్పాటు చేయాలని అట్టి వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. పాఠశాల కాంప్లెక్స్ కు కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, కోశాధికారి అబ్దుల్ హాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డులోని సమస్యలు పరిష్కరించాలి



**నేటి సాక్షి, హైదరాబాద్:** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 లక్షల భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు పరిష్కరించాలని NHRC స్టేట్ కమిటీ సభ్యులు ద్యాగటి హరీష్, బత్తుల రాజశేఖర్ ఆధ్వర్యంలో పలు జిల్లాల కార్మికులు, కార్మిక సంఘ నాయకులు కలిసి కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి రాష్ట్ర సచివాలయం లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో జరగల్సిన కార్మికుల క్లయిమ్ ప్రక్రియ హైదరాబాద్ లో జరగడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతుంది అని అన్నారు. కొందరు బోర్డులో విధులు నిర్వహించే అధికారులు అనాలోచిత / స్వార్థ పూరిత నిర్ణయాలతో కార్మికుల సంక్షేమ నిధులు పక్కదారి పడుతున్నాయని దీని వల్ల సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదని వినతి లో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 లక్షల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్ధవంతంగా నిర్వహించేల చూడాలని , నిర్మాణ కార్మికులకు చెందాల్సిన నిధులు ఇతర రూపాలలో పక్కదారి పట్టకుండా చూడాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి,వారికి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరారు మంత్రి గారు తక్షణమే స్పందించి అత్యవసర ప్రాతిపదికన ఈ సమస్యపై అవసరమైన చర్యలు చేపట్టాలని శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. అలాగే కార్మికులకు సంక్షేమ పథకాలలో జాప్యం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.ఓ.సి కమిటీ సభ్యులు గణేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా సి.ఐ.టీ.యు అధ్యక్షులు ఎలారెడ్డి, పలు సంఘాల కార్మిక నాయకులు రాజు, శ్రీధర్, జనగామ జిల్లా నుండి ఏ.ఐ.టీ.యు.సి నాయకులు స్వామి, సంగారెడ్డి జిల్లా నుండి మొగులయ్య, కరీంనగర్ నుండి బూట్ల సంపత్, బత్తుల సంపత్, విలాసాగరం పృథ్వీ తో పాటు 50 మంది కి పైగా వివిధ జిల్లాల నుండి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.

# పర్మిషన్లు తప్పనిసరి

**ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలించే ట్రాక్టర్లకు ముఖ్య సూచన**



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించిన ఇసుకను తరలించే ట్రాక్టర్ల యజములు, డ్రైవర్లు తగిన పర్మిషన్ రసీదులను తప్పనిసరిగా తమవద్ద ఉంచుకోవాలని బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య సూచించారు. తనిఖీల సమయంలో ఆ అనుమతులను చూపించలేకపోతే అక్రమ రవాణాగా పరిగణించి చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు.

# అగ్ని ప్రమాద బాధితులకు మాజీ సైనికులు ఆర్థిక సహాయం



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) జూలై 16 :** సమాజ సేవలలో భాగంగా మాజీ సైనికులు అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందించటం సంతోష దాయకం రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం గ్రామంలో అగ్నికి ఆహుతి అవ్వటం వలన సర్వం కోల్పోయిన భాదితులు సమ్మెట శ్రీనివాసరెడ్డి గృహాన్ని పరిశీలించి ఆ కుటుంబానికి 12,500/- రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ, సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని తెలియ జేసి, వీలైనంత మంది సహాయం చేయడం వలన బాధితులను ఆదుకోవచ్చు అని పిలుపునిచ్చారు. దేశ సేవఅనంతరం మాజీ సైనికులు సమాజ సేవా కార్యక్రమాలలో కూడా ముందుడటం హర్షించ దగిన విషయం అని తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లో భాగమైనటు వంటి బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు వారి అసిసియేషన్ అధ్యక్షులు అయినటువంటి పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అంది స్తున్నందుకు బాపట్ల అసోసియేషన్ సభ్యులు అందరికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున అభినందనలు తెలిపారు. అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటున్న ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ పిట్టు నాగంజనేయ రెడ్డి మరియు రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్దన్ రెడ్డి లను కూడా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహిసుద్దీన్, రాష్ట్ర అసోసియేషన్ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌళిక వసతులకు ప్రణాళికలు

- అర్హులందరికీ నివాస స్థలాలు, ఇండ్లు
- గొల్లపాలెం మోడల్ గ్రామంలో తీర్చిదిద్దాలి
- మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పర్చూరు) జూలై 16 :** గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలో అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వసతులు కల్పించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు ఆయన చిన్నగంజాం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించాలన్నారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే రహ దారులు, డ్రైనేజీ, విద్యుత్, మంచి నీటి సమస్యకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు నీరు ఎక్కడ నిల్వ లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటినందించాలని ప్రణాళికలో చేపట్టిందన్నారు. ప్రతి ఇంటికి పైపులైన్ నిర్మాణం చేపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించాలని లక్ష్యం తో ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ స్థలాలు అందిస్తామన్నారు. చిన్నగంజాం మండలం గొనసపూడిలో అర్హులకు ఇంటి స్థలాలు అందించేందుకు శరవేగంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ప్రభాకర్ ను ఆదేశించారు. చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామాన్ని మోడల్ గ్రామంలో తీర్చిదిద్దేందుకు అద్భుత ప్రణాళికలు రచించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపేలా అన్ని శాఖలు పకడ్బందీ ప్రణాళికల తో ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే గ్రామంలో సిసి రోడ్లు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో ప్రణాళికలు రచించాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ దాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బసవ రాణి ,ఏపీఓ లక్ష్మి దేవి, ఏపీఎం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పొగాకు, కోకో, మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం-మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న**





**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా(అద్దంకి), జూలై 16 :** పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గం లోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును ఇరువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెటింగ్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు. రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్ లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది." అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ. 33,000 కోట్లు వెచ్చిస్తోందని స్పష్టం చేశారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్నికూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ. 15,000 తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడు తో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లు పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయ్యిందని విమర్శించారు. వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేసినట్లు విమర్శించారు. జగన్ రెడ్డి మాటలు విని వైసీపీ కార్యకర్తలు బెట్టింగ్లల్లో ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. వారి పరామర్శ కోసం జగన్ రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ. 3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో మేజర్లకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున రైతులు పాల్గొన్నారు.

ప్రజల నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 17 జూలై 2025 హైదరాబాద్ 7

# నాలుగో టెస్ట్‌కు కరుణ్ నాయర్‌ను తప్పించే అవకాశం!

## తుది జట్టులోకి సాయి సుదర్శన్ లేదా అభిమన్యు ఈశ్వరన్!




భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. మూడు టెస్ట్‌లు ముగిసే సరికి ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. లార్డ్స్ వేదికగా ఆద్యంతం ఆసక్తిగా సాగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి రోజు చివరి సెషన్ వరకు సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజాను అందించింది. సునాయాసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను టీమిండియా చేజేతులా చేజార్చుకుంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఒక్క బ్యాటర్ అతనికి అండగా నిలిచినా భారత్ విజయం సాధించేది. మాంచెస్టర్ వేదికగా జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నాలుగు విషయాల్లో మెరుగవ్వాలి.నాలుగో టెస్ట్‌లో టీమిండియా సరైన తుది జట్టుతో బరిలోకి దిగాలి. తొలి రెండు టెస్ట్‌ల్లో చెలరేగిన బ్యాటర్లు.. కాస్త సీమ్, స్వింగ్ ఉన్న వికెట్‌పై తేలిపోయారు. దాంతో 193 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా చేధించలేకపోయింది. ముఖ్యంగా కరుణ్ నాయర్ వైఫల్యం టీమిండియా కొంపముంచింది. అతను మూడు టెస్ట్‌ల్లో 0, 20, 31, 20, 40, 14 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. నాలుగో టెస్ట్‌కు కరుణ్ నాయర్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. అతని స్థానంలో సాయి సుదర్శన్ లేదా అభిమన్యు ఈశ్వరన్ తుది జట్టులోకి రావచ్చు. రిషభ్ పంత్ గాయం కూడా ఆందోళన కలిగిస్తోంది. వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇస్తారా? కొనసాగిస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. కుల్దీప్ యాదవ్‌ను తీసుకోవాలనే డిమాండ్ కూడా గత మూడు టెస్ట్‌లుగా గట్టిగా వినిపిస్తోంది. ఏది ఏమైనా పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమిండియా సరైన కాంబినేషన్‌తో బరిలోకి దిగాలి.మూడో టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత బౌలర్లు ఎక్స్‌ట్రాల రూపంలో 63 పరుగులు సమర్పించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 31, రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఎక్స్‌ట్రాలను నియంత్రించి ఉంటే భారత్ సునాయసంగా గెలిచేది. నాలుగో టెస్ట్‌లో ఎక్స్‌ట్రాలు ఇవ్వకుండా టీమిండియా కట్టడిగా బౌలింగ్ చేయాలి. ముఖ్యంగా వికెట్ కీపర్ అలర్ట్‌గా ఉండాలి. మూడో టెస్ట్‌లో పంత్ గాయపడటంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ చేశాడు. వికెట్ల వెనుకాల అతను తడబడటంతో బైస్ రూపంలో పరుగులు వచ్చాయి. వీటిపై టీమిండియా ఫోకస్ పెట్టాలి.ఇంగ్లండ్ టాపార్డర్, మిడిలార్డర్‌ను పెవిలియన్ చేర్చుతున్న భారత బౌలర్లు.. టెయిలెండర్స్ మాత్రం త్వరగా ఔట్ చేయలేకపోతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ టెయిలెండర్స్ 8వ వికెట్‌కు 84 పరుగులు జోడించారు. తోకను త్వరగా కట్ చేస్తే టీమిండియా అవకాశాలు మరింత మెరుగవుతాయి. మూడో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఆటగాళ్ల కవ్వింపులు ఎక్కువయ్యాయి. చివరి సెషన్‌లో బ్యాటర్లను ఔట్ చేసేందుకు ఇంగ్లండ్ ఆటగాళ్లు నోటికి పనిచెప్పారు. గిల్‌ను కవ్వించారు. ఐదో రోజు ఆటలో నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజాలను రెచ్చగొట్టారు. 'నితీష్‌ను నీ స్థాయి ఏంటో తెలుసా.. ఐపీఎల్‌లో నోరు మెదపేవాడివి కాదు.'అనగా.. జడేజాను 'నువ్వెం కష్టపడ్డా బీసీసీఐ గుర్తించదు.. నీ పోరాటం వృథా'అంటూ నోరుపారేసుకున్నా రు. ఈ స్లెడ్జింగ్ చూసి విరాట్ కోహ్లి ఉంటే బాగుండని అంతా అనుకున్నారు. శుభ్‌మన్ గిల్ కూడా కోహ్లి తరహాలోనే దూకుడు కనబర్చాలి. మాటకు మాట బదులివ్వాలి.

## టాపార్డర్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

**మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ**

టాపార్డర్ వైఫల్యంతోనే ఇంగ్లండ్‌తో మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైందని మాజీ కెప్టెన్ సౌరవ్ గూంగూలీ అన్నాడు. రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబర్చినప్పుడు టాపార్డర్‌కు ఏమైందని ప్రశ్నించాడు. ఒక్క బ్యాటర్ మెరుగ్గా రాణించినా ఫలితం మరోలా ఉండేదని చెప్పాడు. భారత బ్యాటర్ల వైఫల్యం తీవ్ర నిరాశకు గురి చేసిందని అసహనం వ్యక్తం చేశాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. ఓ దశలో భారత్ గెలిచేలా కనిపించింది. కానీ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చివరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత ఓటమి లాంఛనమైంది. షోయబ్ బషీర్ వేసిన బంతి సిరాజ్ బాగానే డిఫెన్స్ చేసినా.. నెమ్మదిగా వెళ్లి వికెట్లను తాకింది. దాంతో భారత్‌కు ఓటమి తప్పలేదు.ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. రవీంద్ర జడేజా పోరాటం ఆకట్టుకుంది. దాంతో అందరూ అతనిపై ప్రశంసల జల్లు కురిపించారు. టీమిండియా ఓడినా బాధగా లేదని పోస్ట్‌లు పెట్టారు. అయితే జడేజా పోరాటం బాగానే ఉన్నా.. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లకు ఏమైందని సౌరవ్ గంగూలీ



ప్రశ్నించాడు.'భారత ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ సిరీస్‌లో భారత్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే.. ఈ 193 పరుగుల లక్ష్యాన్ని సునాయసంగా చేధించాల్సింది. జడేజా ఒంటరి పోరాటం చూసి భారత బ్యాటర్లు కచ్చితంగా నిరాశకు గురై ఉంటారు. ఎందుకంటే ఈ సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్‌పై ఆధిక్యం సాధించేందుకు ఇదో సువర్ణవకాశం. ముఖ్యంగా తమ సామర్థ్యానికి తగ్గట్లు ఆడలేదనే విషయాన్ని గ్రహించి భారత ఆటగాళు మరింత బాధపడి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. టాపార్డర్ బ్యాటర్లలో ఒక్కరు రాణించినా ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచేది.జడేజా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. అతను ఇలా బ్యాటింగ్ చేస్తున్నంత కాలం తన కెరీర్‌ను కొనసాగిస్తాడు. అతను చాలా కాలంగా జట్టులో ఉన్నాడు. దాదాపు 80 టెస్ట్‌లు, 200కి పైగా వన్డేలు ఆడాడు. అతని బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జడేజా ఒక ప్రత్యేకమైన ఆటగాడు. గత కొన్నేళ్లుగా అతని బ్యాటింగ్ ఎంతో మెరుగైంది. ఎంతో అనుభవం కలిగిన జడేజా.. జట్టులో కీలకంగా మారాడు.'అని సౌరవ్ గంగూలీ చెప్పుకొచ్చాడు. 193 పరుగుల లక్ష్యచేధనకు దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌటైంది. రవీంద్ర జడేజా(61 నాటౌట్), కేఎల్ రాహుల్(39) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాలుగో టెస్ట్ మాంచెస్టర్ వేదికగా జూలై 23 నుంచి ప్రారంభం కానుంది.

## షోయబ్ బషీర్ స్థానంలో జట్టులోకి వెటరన్ లియామ్ డాసన్

ఇండియాతో మాంచెస్టర్ తో ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్టుకు సంబంధించి ఇంగ్లాండ్ కీలక మార్పు చేసింది. గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. మూడో రోజు రిషభ్ పంత్ కొట్టిన బంతిని అందుకునే ప్రయత్నంలో బషీర్ గాయపడిన సంగతి తెలిసిందే. అతని ఎడమ చేతి చిటికెన వేలు విరగడంతో సర్జరీ చేయనున్నారు. దీంతో మిగతా రెండు టెస్టులకు తనను జట్టు నుంచి తప్పించారు. ఆ స్థానంలో డాసన్ ని ఎంపిక చేశారు. నిజానికి బషీర్ స్థానంలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హార్ట్ లీ పోటీ పడినా, కౌంటీల్లో చాలా అనుభవం ఉన్న డాసన్ కే ఇంగ్లాండ్ ఓటేసింది. తను చివరిసారిగా 2017లో సౌతాఫ్రికాపై టెస్టు ఆడాడు. అయితే ఇప్పటివరకు తను మూడు టెస్టులు ఆడగా, కేవలం ఏడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అయితే దేశవాళీల్లో అతను నిలకడగా రాణిస్తుండటంతో, తిరిగి రీ ఎంట్రీ దక్కింది. నిజానికి లెఫార్మ్ స్పిన్నరైన డాసన్.. వికెట్ కు వికెట్ అక్యూరెట్ గా బౌలింగ్ చేయగలడు. ఇక అతడికి బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉంది. 35 ఏళ్ల డాసన్ ఇప్పటివరకు 212 మ్యాచ్ లు ఆడగా, 371 వికెట్లు తీశాడు. సగటు 31.5 కావడం విశేషం. ఇక బ్యాటింగ్ లో 35కి పైగా సగటుతో 56 ఫిఫ్టీలు, 18 సెంచరీలు కూడా చేశాడు. నాలుగో టెస్టులో డాసన్ ఆడినట్లయితే ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు మూడో టెస్టు మూడో రోజు గాయపడినప్పటికీ, అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో బషీర్ తన ఉనికిని చాటుకున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్ లో రెండు పరుగులు చేసిన బషీర్.. బౌలింగ్ లో మాత్రం కీలక వికెట్ ను సాధించాడు. పదో వికెట్ అయిన మహ్మద్ సిరాజ్ ను ఔట్ చేయడంలో ఇంగ్లాండ్ పేసర్లు చేతులెత్తేస్తే, బషీర్ మాత్రం అతడిని ఔట్ చేసి, జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. ఎడమ చేతికి కట్టుతోనే తను బ్యాటింగ్, బౌలింగ్ చేయడం విశేషం. మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణించడంతోనే డాసన్ ని జట్టులోకి తీసుకున్నట్లు ఇంగ్లాండ్ సెలెక్టర్ ల్యూక్ రైట్ స్పష్టం చేశాడు. హాంప్ షైర్ తరపున తను అద్భుతంగా రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఇక గతనెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20 సిరీస్ లోనూ డాసన్ అడాడు. ఈ సిరీస్ లో ఐదు వికెట్లు తీసి ఉమ్మడి అత్యుత్తమ బౌలర్ గా నిలిచాడు. ఇలాంటి ప్రదర్శనే నాలుగో టెస్టులో కొనసాగించాలని తను భావిస్తున్నాడు.

నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హేరీ బ్రూక్, బ్రైడెన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.



## మూడో స్థానానికి పడిపోయిన ఇంగ్లండ్

లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ ఇండియాను 22 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ సిరీస్‌లో ఆధిక్యం సాధించినప్పటికీ ఆతిథ్య దేశానికి షాక్ తప్పలేదు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లండ్‌పై మ్యాచ్ ఫీజు విధించడమే కాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లు కోల్పోయింది. దీని కారణంగా ఇంగ్లండ్ జట్టు పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది.




## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్ టీ20 రేటింగ్స్‌ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్‌లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్‌లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మురీడు ఫార్మాట్‌లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్‌గా విరాట్ కోహ్లి రికార్డు సృష్టించాడు. ఇక ఆల్‌టైమ్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్‌తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లి పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్‌లో 125 టీ20 మ్యాచ్‌ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9న ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.



## జడేజా బ్యాటింగ్ అద్భుతం: చతేశ్వర్ పుజారా

లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్ధ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా? అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు.పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు.మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు.రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.



## ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు

వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ – సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు– తెలుస్తోంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.



## ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా

### బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కలాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు. ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. 'రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. కొందరేమో 5 గంటలు అంటూ పోస్టులు పెడుతున్నారు. అన్ని గంటలు ప్రేక్షకులు సీట్లలో కూర్చుంటారా లేదా అన్నది సందేహమే. కానీ రాజమౌళి ఏం చేసినా ఆలోచించే చేస్తారనే నమ్మకం నాకుంది. రన్ టైమ్ గురించి నాకు ఎలాంటి క్లారిటీ లేదు. దాని గురించి రాజమౌళికే తెలియాలి. ఆయన నాకేం చెప్పలేదు. రన్ -టైమ్ విషయంలో ఎలాంటి టె-న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి-ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.



## వార్-2పై పెరుగుతున్న అంచనాలు


డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ

ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాసులు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.

# రవితేజకు పితృవియోగం


## రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం

టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని మెగాస్టార్ చిరంజీవి ఓ పోస్ట్ సైతం పెట్టారు.



## తల్లిదండ్రులైన కియారా, సిద్ధార్థ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు– వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా–సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకోచ్చింది. 'షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు– కియారాతో పాటు– సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.



## ఆగస్ట్‌లో రాజాసాబ్ ఫస్ట్ సింగిల్



ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ప్రభాస్‌కి ఉన్న స్థానం ప్రత్యేకమైనది. 'బాహుబలి' తర్వాత ఆయన సెలబ్రిటీ- స్టేటస్ అంతర్జాతీయంగా పెరిగింది. దీంతో ఆయన ప్రతి సినిమా మీదా అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన అంచనాలు నెలకొంటున్నాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మాస్ ఎంటర్-టైనర్ 'ది రాజా సాబ్' మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ నుండి రీసెంట్‌గా విడుదలైన టీజర్‌లో ప్రభాస్ విభిన్న లుక్స్‌తో, కామెడీ, హీరోయిజం రెండు చూపించి అంచనాలు రెట్టింపు చేశాడు. మారుతి ప్రభాస్‌తో ఏదో అద్భుతం చేస్తున్నాడు అని క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇందులో మాళవిక మోహన్, నిధి అగర్వాల్,రిద్ధి కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, తాజాగా ఈ మూవీ నుంచి ఇప్పుడు మరో ఆసక్తికర అప్‌డేట్ బయటికి వచ్చింది. అదే ఫస్ట్ సింగిల్ గురించి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఆగస్ట్ మొదటి వారంలో విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఇది ప్రభాస్ పైనే డిజైన్ చేసిన సోలో మాస్ సాంగ్ అని సమాచారం. ప్రస్తుత టాలీవుడ్ ట్రెండ్‌ను బట్టి చూస్తే, థమన్ సాగే మాస్ బీట్, విజువల్స్‌తో ఈ పాటకు మంచి వర్షన్ వచ్చే అవకాశం ఉందట. ఇటీ-వలే విడుదలైన టీజర్‌కి మాస్ రెస్పాన్స్ రాగా, థమన్ అందించిన మ్యూజిక్‌కి ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయి. ఇదే ఊపులో, తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం ప్రభాస్‌పై ప్రత్యేకంగా తెరకెక్కిన సోలో సాంగ్‌కు కూడా, తన మాస్ మేజిక్‌ని చూపించబోతున్నారట.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
17 జూలై 2025


# అక్రమ కేసులకు భయపడేది లేదు

మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

## అన్యాయం అరెస్ట్ చేసిన ప్రతి కార్యకర్తలకు జగనన్న అండగా ఉంటారూ

**నేటి సాక్షి తిరుపతి జిల్లా బాదూరు బాల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని విజయవాడలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి జగనన్నతో మాట్లాడుతూ... బంగారు పాల్యం మార్కెట్ యార్డులో వైఎస్ఆర్సిపి సానుభూతిపరులపై పెట్టిన అక్రమ కేసులను జగనన్నకు వివరించారు. అక్రమ కేసులు అరెస్టు అయిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని జగనన్న భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అక్రమ అరెస్టులులో అరెస్ట్ అయిన వారికి న్యాయ సలహా రక్షణ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని న్యాయవాది మనోహర్ రెడ్డి కి జగన్ అన్న సూచించినట్లు తెలిపారు. కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకులు ఎవరు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని జగనన్న హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు గురువారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బూత్ కన్వీనర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి నగర మహాసభలను జయప్రదం చేయండి

- నగర మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ రాక
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఈనెల 18న సిపిఐ తిరుపతి నగర 14వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం 10 గంటలకు మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ కార్మికులకు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ, దున్నే వాడికి భూమి, అందరికీ సమాన విద్య, వైద్యం ప్రతి ఒక్కరూ నివాసము ఉండడానికి గూడు, కూడు,గుడ్డ నినాదంతో పోరాటం చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని అన్నారు. తిరుపతి నగరంలో పేదలకు ఇల్లు పంచి 24 ఖాళీలు నిర్మించిన చరిత్ర సిపిఐదేనని అన్నారు. తిరుపతి నగరంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారం చేయాలని, రుయా ప్రసూతి హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టీటీడీ నిధులు 10 శాతం తిరుపతికి కేటాయించాలని, టీటీడీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు భూమి ఇచ్చి, నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని నినాదంతో ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు ఆటోనగర్ కృష్ణారెడ్డి స్తూపం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి 19న ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి హాజరవుతున్నారని కావున పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# ఆర్టీజన్ కార్మికులకు కన్వర్షన్ తోపాటు ఏపిఎస్ఈబి వర్తింప చేయాలి

## 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 16, ( ఇమామ్ సాబ్ ) :** తెలంగాణ రాష్ట్రం లో విద్యుత్ శాఖ కార్మికులు వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా రేప్పపాటు కరేంటు పోకుండా రాత్రిపగలు కష్టపడి విద్యుత్ సరఫరా ను అందిస్తున్నారని 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత సాయిబాబు చెప్పారు. బుధవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ సరఫరా అందించటంలో క్షేత్రస్థాయిలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. పని భారం పేరిగినప్పటికి విద్యుత్ శాఖకు చెందిన కార్మికులు రాత్రి పగలు వర్షకాలంలో ఎలాంటి బ్రేక్ డౌన్ అయిన వారి నుండి రైతులకు నిరంతరాయం విద్యుత్ అందించడంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. నూతన మండలాలు పెరిగినప్పటికీ నూతన పోస్టులను ప్రభుత్వం కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్టిజన్ కార్మికులు పదోన్నతి ఇచ్చి , ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలని ఈ ఏడాది ఫిబ్రవరి లో టి.జీ.ఎస్.పి.డి.సి.ఎల్. యాజమాన్యం కు 1104 యూనియన్ తరపున వినతిపత్రం సమర్పించామని చెప్పారు. 2009 నుండి విద్యుత్ శాఖ లో ఫీంచన్ విధానాన్ని రద్దు చేశారు. మళ్ళి ఫించన్ విధానాన్ని పునః ప్రారంభించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశామని ఈ సమావేశంలో సాయిబాబు స్పష్టం చేశారు. అలాగే ఆర్టిజన్ కార్మికుల సీనీయారిటీ లీస్ట్ ప్రభుత్వం ప్రకటించాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు డిమాండ్ చేశారు. ఈ.పి.ఎఫ్.టూ. జీపిఎఫ్ ఇవ్వాలని కోరారు. అనంతరం1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత సాయి బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డివిజన్ నాయకులు గోవిందరాజు, మొగులప్ప, శ్రీధర్ రెడ్డి, నారాయణపేట డివిజన్ అడిషనల్ సెక్రెటరీ మధుసూదన్ గౌడ్, రషీద్, మమ్మద్ ఖాజా, రవీందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నరేష్,వెంకటేష్, కృష్ణయ్య, ఎల్ఎం భాస్కర్, ఉంద్యాల శ్రీనివాసులు, బాలరాజు, బుచ్చన్న సిబ్బంది తదితరు పాల్గొన్నారు.




# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి జులై 16:** ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నల్లబెల్లి గ్రామపంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1 ఏప్రిల్ 2024-2025 మార్చి 31, ఆర్థిక సంవత్సరంలో వేతనాలుగా 2125560 రూ, సామాగ్రి 15681రూ, మొత్తం 2141241 లక్షల రూపాయలు చెల్లింపులు జరిగినట్టు అధికారులు తెలిపారు. ఇందులో రెండు నర్సరీలు, ఫిష్ పాండ్ ఒకటి , ఒకటి ఫామ్ పాండు, ఒకటి పామ్ ఆయిల్ ఒకటి మునగ తోట, వెంకటపాలెం చెరువు,గుట్ట చెరువు, రేలకుంట చెరువులో పూడిక తీయుట ఈ తొమ్మిది రకాల పనులను ఆర్థిక సంవత్సరంలో చేయడం జరిగింది. ఈ పనులకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీలు భాగంగా ఇంటింటికి వెళ్లి పని చేసిన ప్రతి కూలిని వివరాలను అడిగి పని చేశారా లేదో తెలుసుకుని పనికి వేతనం పొందారా తదితర విషయాలను గురించి తెలుసుకొని వారికి ఉపాధి హామీ పథకం పైన అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించడం జరిగిందంటూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రోగ్రాం అధికారి వెంకట్ నారాయణ, జూనియర్ ఇంజనీర్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్,నల్లబెల్లి గ్రామ కార్యదర్శి ధర్మేందర్, సామాజిక తనిఖీ బి ఆర్ పి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మధు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ నిధుల కోసం విజ్ఞప్తి



**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లోని వారి నివాసం లో గన్నేరువరం లక్ష్మీ నరసింహస్వామి మున్నూరు కాపు పటేల్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో కలిసి అసంపూర్తిగా ఉన్న సంఘ భవన మరియు కాంపౌండ్ నిర్మాణానికి ఎంపీ ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేసి గన్నేరువరంలో ఉన్న 200. మున్నూరు కాపు కుటుంబాలకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గన్నేరువరం మున్నూరు కాపు సంఘము ఉపాధ్యక్షుడు పుల్లెల రాము నాయకులు పుల్లెల జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**నేటిసాక్షి, :**గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బామండ్ల నరేష్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరు శ్రీనాథ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సీనియర్ నాయకుడు కుసుబుం తిరుపతి, జంగిటి ప్రకాష్, దానబోయిన లక్ష్మయ్య, పోలవేణి మల్లేశం, కర్ర కొమురయ్య, బామండ్ల అనిల్, కనకయ్య, రాజయ్య బాబు, నరసయ్య, రమేష్, రాజయ్య, లక్ష్మయ్య,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఇచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడుగా నియమితులైన పసపాల సుధాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం విజయవాడలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసి ఆయన జిల్లా పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల మీద పెట్టే తప్పుడు కేసులపై న్యాయపరంగా కోర్టుల్లో తాను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు వరకు న్యాయపరమైన సలహాలతో పాటు కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులుపై పోరాడుతానని వెల్లడించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా హైకోర్టులో న్యాయవాధిగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందించే సేవలను గుర్తించి కీలక పదవిని అప్పగించడం జరిగిందని, ఇకపై మరింతగా సేవలు అందించాలని కోరారు.

## సమూహిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి

**ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేష్**



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 16, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఉన్న బంగారు దుకాణాల వద్ద సామూహిక మరుగుదొడ్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ కోరారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో గల ప్రతి బంగారు దుకాణాల వద్ద మరుగుదొడ్లు, మూత్రశాలలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బంగారు దుకాణాల వద్ద మరుగుదొడ్లు, మూత్రశాల లేని వాటికి లైసెన్సులను అధికారులు చర్యలు తీసుకొని రద్దు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. మరికల్ మండల కేంద్రంలో నారాయణపేట జిల్లా స్థాయి లేబర్ అధికారులు తప్పనిసరిగా విచారణ చేపట్టాలన్నారు. లేనియెడల ఎఐటి యుసి ఆధ్వర్యంలో మహిళల సమక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## డ్రగ్స్ నివారణపై యువకులకు అవగాహన

**మరికల్ ఎస్సై రాములు**




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 16 :** మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా మై భారత్ ( నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో మరికల్ యువక మండలి సహకారంతో డ్రగ్స్ నివారణ పై శ్రీ మణికంఠ జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ రాములు సార్ పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి డ్రగ్స్ మరియు ఫోక్స్ నివరణ పై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైభారత్ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్ సార్ గారు, మరికల్ ఎస్ఐ రాములు సార్ గారు, కళాశాల ఇంచార్జ్ అనిత రెడ్డి, యువక మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు పి అంజప్ప పి శేఖర్ గేసుదాస్, హర్షవర్ధన్ రెడ్డి వినయ్ ఇంతియాజ్ , కళాశాల దీపకులు ఆంజనేయులు స్వప్న అనిత, విష్ణువర్ధన్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తరగదికో ఉపాధ్యాయుడిని కేటాయించండి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**ప్రభుత్వ పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తపస్ జిల్లా కార్యదర్శి అందె.శివప్రసాద్, కోరుట్ల మండల శాఖ అధ్యక్షుడు గాడిపెల్లి. అంజయ్యలు కోరారు.బుధవారం రోజు కోరుట్ల మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు వెంటనే నియామక ప్రక్రియ చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు జుంబర్తి శంకరయ్య, పిస్క రమేష్, మంచికట్ల నాగరాజు, సల్ల అనిల్,భూమి అజయ్, నారవేణి వేణు, నాగుల రాహుల్ బాబు లు పాల్గొన్నారు.

## 140 ప్లేట్స్ వితరణ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలంలోని మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం సిద్దిపేటకు చెందిన అయిత పురుషోత్తము , కొమురవెల్లి విద్యాసాగర్లు విద్యార్థులు మధ్యాహ్న భోజనము చేయుటకు 140 ప్లేట్లు వితరణ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, తమ వంతు చేయుతగా ప్లేట్లు అందించామని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాల విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దాతలు విద్యర్థులను కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్లేట్లను అందించిన పురుషోత్తం, విద్యాసాగర్లను మండల విద్యాధికారి వినయ్ కుమార్ సన్మానించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, కనకయ్య, జ్యోతిరాణి, సావిత్రి, సరోజ, పద్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

# చండీ యాగానికి హాజరైన భీష్మ ఫౌండేషన్ చైర్మన్

**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అర్చక సంఘ ప్రతినిధులు, పురోహితులు**



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 16, ( ఇమామ్ సాబ్) :** ధూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కాచిగూడలోని తూల్జాభవన్ లో బుధవారం నిర్వహించిన పంచకుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. రాజ్ కుమార్ రెడ్డికి అర్చక సంఘం ప్రతినిధులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకు ముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన యాగానికి మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలాచారితో కలిసి రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవచారి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘ సమావేశానికి రాజ్ కుమార్ రెడ్డి లక్ష రూపాయలను అందజేయడం అభినందనీయమని అన్నారు.

**పేటలో అర్చక సంఘ కార్యాలయానికి 200 గజాల స్థలం: రాజ్ కుమార్ రెడ్డి**

నారాయణపేట జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘ కార్యాలయ ఏర్పాటు కోసం 200 గజాల స్థలాన్ని కేటాయించనున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా హర్షధ్వానాలను వ్యక్తం చేశారు. ఇప్పటికే సంఘానికి లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. అర్చక సంఘానికి స్థలాన్ని ప్రకటించిన రాజ్ కుమార్ రెడ్డిని వేణుగోపాలాచారి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో అర్చక సంఘం ప్రతినిధులు, వేణుగోపాలాచారితో కలిసి రాజ్ కుమార్ రెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవశర్మ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, వందలాదిమంది అర్చక సంఘ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణలకు అటల్ టింకల్ ల్యాబ్ ఉపయోగపడాలి

**నారాయణపేట జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్**




**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 16, ( ఇమామ్ సాబ్) :** పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దిరిపాడులో అటల్ టింకల్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మక ఆవిష్కరణ అటల్ టింకల్ ల్యాబ్లు చాలా దోహత పడాలని జిల్లాలో రెండు కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మరికల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరిపాడు కేంద్రాలలో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కేంద్రాలలో పీఎం శ్రీ పాఠశాలల నుండి ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు ఈ శిక్షణ కార్యక్రమం 16-07-2025 నుండి 17-07-2025 రెండు రోజులు ఉంటుందని తెలియ జేశారు 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణప్ప అధ్యక్షతన బుధవారము శిక్షణ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగాలు చేయించి వారికి ఉపయోగ పడేటట్లు ఉండాలని తెలియజేశారు ఈ యొక్క శిక్ష కార్యక్రమం లో 9 పాఠశాల నుండి 27 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎ టి ఎల్ డిస్టిక్ కోఆర్డినేటర్ అరుణ్ ,శ్రీనివాస్ ,పురుషోత్తం, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 16 :** మహిళలు ఆర్థికంగా ఎదగావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు.దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కొత్తకోట, మదనపురం మండలాల ఇందిరా మహిళా శక్తి సంబరాలలో వనపర్తి జిల్లా కలెక్టర్ గారితో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన



వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేసి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించామని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారన్నారు.విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించడం జరిగిందన్నారు.వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదు-పాయం కల్పించి, సంవత్సరంలోపే 21 వేల కోట్లకు పైగా రుణాలను మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని...మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు.మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నం, పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దన్నగా ఉంటూ, అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారన్నారు.ఈ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది, ఇప్పటికే మొదటి ఏడాదిలో మహిళ సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ మహిళా సంఘాలను గాలికి వదిలేసారని వారు ఆరోపించారు.త్వరలో కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామంలో మహిళా సంఘాలకు కేటాయించిన పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి గారి సమక్షంలో ప్రారంభించుకో బోతున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం మనందరిది, సమాజంలో కుటుంబ వ్యవస్థ కీలకం,ఆ వ్యవస్థను నడిపేది మహిళ, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం ముందుకు సాగుతుందని నమ్మి ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేర్ల మీదే ఇచ్చామన్నారు.అంతేకాక ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరు స్తున్నామన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే సిలిండర్, 10 లక్షల, ఆరోగ్యశ్రీ రెండు లక్షల రుణమాఫీ, 500 బోనస్, 13000 వేల కోట్లు వెచ్చించి రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం, తెలంగాణ మహిళలు..మహిళ సాధికారతలో దేశానికి ఆదర్శంగా నిలవాలి, ఇతర రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం నుంచి ప్రేరణ పొందేలా రూపొందిస్తున్న ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. మీ ప్రేమ, అభిమానాలు, ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వం పై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీకి ఇచ్చిన అద్దె బస్సుల గాను రెండు నెలలకు వచ్చిన ఆదాయం 1 లక్ష 38, 936 రూపాయల చెక్ ను, 74 స్వయం సహాయక మహిళ సంఘాలకు 2025-26 సంవత్సరముకు గాను 8 కోట్ల 30 లక్షల రూపాయల చెక్ ను, 6 మంది మహిళ సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించి 2 లక్షల 38వేల రూపాయల చెక్కును, 1035 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించి 3 కోట్ల 44 లక్షల రూపాయల చెక్ ను, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ.. పట్టణ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన 65 లక్షల 29 వేల రూపాయల చెక్ లను జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళా సంఘాలకు ఎమ్మెల్యే జియంఆర్ అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి ఆయన ఊరేగింపు పై పూల వర్షం కురిపించారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
17 జూలై 2025


# పార్కు స్థలాల రక్షణకు బీజేపీ రిలే నిరాహార దీక్ష

## కబ్జాదారులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్-బీఆర్ఎస్- శ్రీరాములు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కుల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందున,వాటిని పరిరక్షించాలన్న డిమాండ్‌తో బీజేపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభమైంది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అందెల శ్రీరాములు,మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. పార్కు స్థలాలను మాయంచేస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చేతులు కలిపారని ఆరోపించారు.వందల గజాల భూములు కబ్జాలో పడిపోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకో లేదని విమర్శించారు. కబ్జాదారులపై చర్యలు తీసుకుని భూములు



తిరిగి కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్,కౌలన్ శంకర్ రెడ్డి, మిద్దె సుదర్శన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,తర్రే మల్లేష్ యాదవ్, చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,నడి కుడ యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, నిమ్మల సునీత, శ్రీకాంత్ గౌడ్,గడ్డం లక్ష్మారెడ్డి, ఏనుగు రామిరెడ్డి,పేతుల పుల్లారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రేసు నరసింహారెడ్డి, పాలు బాయ్ లక్ష్మణ్, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు, రాంబాబు గౌడ్, లాలా సందీప్, రవి గౌడ్ ,కుంటి భాస్కర్, మంత్రి మహేష్, సాయి సంతోష్, కొండల్ యాదవ్ తదితర బీజేపీ, బీజేవైఎం నేతలు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో అభివృద్ధి

## మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నర్వ మండలంలోని రాంపూర్

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 16, ( ఇమామ్ సాబ్)** :నారాయణపేట జిల్లాలోని నర్వ మండల పరిధిలో ని రాంపూర్ గ్రామంలో అబివృద్ధి ప్రదాత గౌరవ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 10 లక్షల రూపాయలు ఎస్సీ ,సబ్ ప్లాన్ నిధులతో 7లక్షలు డ్రైనేజీ 3లక్షలు సీసీ రోడ్డు పనులను మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ సహకారంతో, నర్వ ఎంపీడీఓ శ్రీనివాస్ ,డీసీసీ జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగన్నవివేక్ వర్దన్ రెడ్డి ఆద్వర్యంలో పనులను ప్రారంభించడం జరిగింది. డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి 10 లక్షల నిధులతో సిసి రోడ్ డ్రైనేజ్ ఇచ్చినందుకు మంత్రి శ్రీహరి కి రుణపడి ఉంటామని ఇంత వేగంగా పనులు జరుగుతున్నందున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపిస్తుందని అన్నారు ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి భట్టుమూర్తి గ్రామ అధ్యక్షులు



నాగన్న నర్సింహారెడ్డి రామేశ్వరమ్మ, మాలన్ బీ,మాజీ సర్పంచ్ వెంకటయ్య, బొమ్మ వెంకటరెడ్డి, బాల్ రెడ్డి, రాంరెడ్డి, నాగన్న రాజేశ్వర్ రెడ్డి,కొనింటి కురుమయ్య, బొంబాయి అంజన్న, కర్రే అంజన్న, లావు వెంకటన్న, జుట్టు వెంకటన్న,దేవన్న, జైపాల్ గౌడ్, బెల్లాది నాగరాజు, మేతరి రాములు, నర్వ వెంకటన్న,పత్తి లక్ష్మయ్య, తెలుగు కృష్ణయ్య,తెలుగు బాలప్ప, నర్వ రామస్వామి,వడ్డే చిన్న అంజన్న, బుడ్డెసాబ్, కమాలియా,మ్యాతరి రమేష్ తదితరులు పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు,

# ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ భద్రత

## ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలి

## రెహమాన్

**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దుబ్బచర్ల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్ హాజరై, ప్రజలకు వివిధ ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కలిగించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ( పి.ఎం.ఎస్.బి.వై) ద్వారా రూ.20 చెల్లించి ప్రమాదవశాత్తు మరణమైతే రూ.2 లక్షల బీమా లభిస్తుందని, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన (పి.ఎం.జె. జె.బి.వై) ద్వారా రూ. 436 చెల్లించి సహజ మరణానికి రూ.2 లక్షల బీమా ప్రయోజనం లభిస్తుందని తెలిపారు.అదేవిధంగా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, అటల్ పెన్షన్ యోజనల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.ఒకసారి బీమా చేసిన తరువాత ప్రతి సంవత్సరం ఖాతాలో సమర్పణ డబ్బులు ఉండేలా జాగ్రత్త



తీసుకోవాలని సూచించారు.బ్యాంకు ఖాతాలు లేని వారు వెంటనే ఖాతాలు తెరచుకొని బీమా చేయించుకోవాలని హితవు పలికారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటిపి అడిగే వ్యక్తులను నమ్మరాదని,బ్యాంకు మేనేజర్లు ఎప్పుడూ వ్యక్తిగత సమాచారం ఫోన్‌లో అడగరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎల్.డి.ఎం సుశీల్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ ఎం రామారావు,మేనేజర్ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ దశరథ్ నాయక్, సీసీ రాజబాబు, వివో-ఏ సునీత, వివో అధ్యక్షురాలు బి. బాలమణి, వీఐడీఎస్-ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మళ్లీ తెలంగాణలో కేసీఆర్ కావాలంటున్నారు



- శంకర్ పల్లిలో బీఆర్ఎస్ శ్రేణులకు సబితా ఉత్సాహం
- మళ్లీ కేసీఆర్ పాలనకే ప్రజల మద్దతు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మరియు మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-మళ్లీ తెలంగాణలో కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.త్వరలోనే ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించాలని, ప్రతిపక్షం లో ఉండగలిగితేనే నిజమైన నాయకత్వ లక్షణాలు పెంపొంద ుతాయని వ్యాఖ్యానించారు. గతంలో వైఎస్సార్ హయాంలో, కేసీఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురవగా, నేడు ప్రకృతి సహకరించడం లేదని పేర్కొన్నారు.రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రేణులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని, కేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్ని సార్లు సంబరాలు చేసుకున్నామో అడిగారు.రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూ.5 లక్షల బీమాను నేడు నిలిపి వేయడాన్ని తప్పుపట్టారు.మహిళలకు ఎన్నికల ముందు హామీగా ఇచ్చిన తులం బంగారం, విద్యార్థినీలకు స్కూటీలు ఇప్పటికీ నెరవేరలేదని విమర్శించారు.ఎన్నికల దృష్ట్యా ప్రస్తుతం రేషన్ కార్డుల పంపిణీని పెద్ద ఎత్తున ప్రచారం చేయడం హాస్యాస్ప దమన్నారు. గతంలో మిషన్ భగీరథ ద్వారా పరిష్కరించిన నీటి సమస్యలు మళ్లీ పునరావృతమ వుతున్నాయని, మహిళలు ఖాళీ బిందెలతో తిరుగుతున్న దృశ్యాలు తాము మళ్లీ చూస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని, అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని, మండల సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామస్థాయి-ంలో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 16, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి సమీపంలోని మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజనం పై ఆరా తీశారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశీలించి పరి శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పాఠశాలలో వంటగది లేకపోవడం గమనించి వంట గది ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గుండుమల్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు.

# కమ్మెట మాజీ ఉపసర్పంచికి ఘన నివాళులు

## వారి కుటుంబాన్ని పరామర్శించిన పామేనా బీమ్ భరత్



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల :** చేవెళ్ళ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల మండల రైతు సంఘం అధ్యక్షులు కమ్మెట గ్రామానికి చెందిన ఎం. కృష్ణా గౌడ్ గారు .(ఉప సర్పంచ్) ఈ రోజు ఉదయం మరణించడం జరిగింది వారి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు.....వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు మరియు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్య నారాయణ రెడ్డి గారు, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు గారు చెన్నయ్య గారు, శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి గారు, శంకర్ పల్లీ మండలం నాయకులు కాశీనాథ్ గౌడ్ మరియు ఆయా గ్రామ పెద్దలు , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## సూచించిన అందెల శ్రీరాములు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైనటువంటి రంగారెడ్డి రూరల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులకు,మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై కేటీఆర్‌కు వినతి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** హైదరాబాద్:తెలంగాణ భవనంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన ప్రతినిధుల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎదురవుతున్న సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాలపై కేటీఆర్ తో వివరంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్,హరితసేనా చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పూలపల్లి పృధ్వీరాజ్,సోషల్ మీడియా ఇంచార్జ్ రవికుమార్,మైనారిటీ యువ నాయకుడు ఎండీ ఆసిఫ్,రాహుల్,విజయ్,మురారీ (లడ్డు) పాల్గొన్నారు.ప్రతినిధులు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన,పల్లె ప్రగతి,హరితహారం తదితర అంశాలపై వర్కింగ్ ప్రెసిడెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కేటీఆర్ ప్రతినిధుల అభ్యర్థనలపై సానుకూలంగా స్పందిస్తూ,సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## కప్పాటి పాండురంగారెడ్డి



**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా:మహిళా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు. బుధవారం లేఖల సమావేశంలో తెలియజేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,పెట్రోల్ పంపుల కేటాయింపుతో పాటు మహిళా సంఘాల బలోపేతానికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం రూ.344 కోట్లు సెర్ప్‌కి విడుదల చేసిన విషయాన్ని పేర్కొన్నారు.ఇందులో గ్రామీణ సంఘాలకు రూ.300 కోట్లు,పట్టణ సంఘాలకు రూ.44 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.శనివారం వరకు చెక్కుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు.అదే విధంగా ప్రమాద బీమా, రుణ బీమా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 385 మంది మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా, 2,502 కుటుంబాలకు రుణ బీమా పరిహారం అందించారని పేర్కొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి మాజీ ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ

# ఎమ్మెల్సీని సన్మానించిన బెజ్జంకి నాయకులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం, గౌరవ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారు మొదటిసారిగా కరీంనగర్ డీసీసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పులి సంతోష్ గౌడ్, జంగిలి ఆంజనేయులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకి చెక్కులు



**నేటి సాక్షి,నల్లబెల్లి, జూలై 16:** నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు బాదావత్ మౌనిక సుమన్ రూ.5 లక్షల లబ్ధిలో భాగంగా తొలి విడతగా రూ.1 లక్ష చెక్కును స్వీకరించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డికి పాలాభిషేకం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకుడు చార్ల శివారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, NSUI నియోజకవర్గ అధ్యక్షుడు భేతి భరత్, మండల కార్యదర్శి జిల్ల మునేందర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నలగొండ సుధాకర్, యువజన నాయకుడు డ్యాగాల కృష్ణ, గ్రామ పార్టీ నాయకులు భూక్య బాలాజీ, బత్తిని మహేష్, ప్రేమ్ సింగ్, సుమన్, బాదావత్ బాలాజీ, భూక్య రమేష్, భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టులలోఅవకాశం కల్పించాలి

## బిపోలగాని వెంకటేష్ గౌడ్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూలై 16 :** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తున్న తనకు ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెనర్ పోలాగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో అనేక కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కొరకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు తనకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు.

# జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది

## కేంద్రమంత్రి.హర్ష మనోత్ర




**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 16 :** కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయాన్ని కేంద్ర సహాయ మంత్రి వర్యులు శ్రీ హర్ష్ మల్హోత్రా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మరియు భాజపా నాయకులు కేంద్ర మంత్రివర్యులను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడు తూ వెనకబడ్డ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయి స్తుందని, అందులో భాగంగా జల్ జీవన్ మిషన్, పీఎం జన్మన్, పీఎం జుగా, రూర్బన్, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపి తదితర పథకాల సమీక్షకై తాను రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చానని తెలిపారు. చాలా అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు.అనంతరం భాజపా జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో కేంద్ర మంత్రి వర్యులు మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, మాజీ జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, కృష్ణ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్లు గొల్లపల్లి వీరభద్ర చారి, సొల్లు లక్ష్మి, మాజీ ఎంపిపి అరిగేల మల్లికార్జున్, ఆంజనేయులు గౌడ్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ టెక్నాలజీనీ ఉపయోగించుకోవాలి

## ఎన్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్




**నేటిసాక్షి, నల్లగొండ :** విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకొని బంగారు భవిష్యత్ ను నిర్మించుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. నూతనంగా కళాశాలలో ప్రవేశం పొందిన సోషల్ సైన్స్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో ఉన్న మౌలిక వసతులను మరియు సీనియర్ ఉపన్యాసక బోధనలను, లైబ్రరీ, ల్యాబ్ లు కంప్యూటర్లు, డిజిటల్ టెక్నాలజీనీ ఉపయోగించుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని తెలియజేశారు. కళాశాలలో విద్యతో పాటు ఎసిసి, ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొనుటకు ప్రతి అవకాశం కలదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంతటి శ్రీనివాస్, ఐక్యూ-ఎస్ సి కో-ఆర్డినేటర్, డాక్టర్ వై ప్రసన్నకుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బత్తిరి నాగరాజు, బిఏ అడ్మిషన్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మునిస్వామి తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వెల్దండి శ్రీధర్, చరిత్ర ఉపన్యాసకులు బట్టు కిరీటం, నర్సింగ్ కోటయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధిపతి మల్లేశం, ఎన్సిసి కేర్ టేకర్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్ విస్తరణ బాధితులకు న్యాయం జరగాలి

## కార్పొరేటర్ ఆకుల.శ్రీవాణి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో.. సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన 100 అడుగుల రోడ్ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులను సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి స్వయంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ:-బాధితులకు తగిన న్యాయం జరగాలని, టి డి ఆర్ (ట్రాన్స్‌ఫరల్ డెవలప్మెంట్ రైట్స్) కు బదులుగా ప్రభుత్వం నిర్ణయించిన విలువకు మూడు రెట్లు నగదు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.అలాగే,పూర్తిగా స్థలం కోల్పోయిన వారికి వేరే ప్రాంతంలో స్థలం కేటాయించాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని,న్యాయం జరిగే వరకు బాధితుల వెంబడి నిలుస్తానని ఆకుల శ్రీవాణి ధైర్యం చెప్పారు

# తుడా చైర్మన్ ని కలిసిన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసిన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అభిజిత్ కుంతే



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని 4 వ ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అభిజిత్ కుంతే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ను అభినందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెస్ అభివృద్ధికి డాలర్స్ దివాకర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.. దివాకర్ రెడ్డి సహాయ సహకారాలతో జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ చెస్ మాస్టర్లు ఎదిగారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నారని తెలియజేశారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ అందించన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నుంచి కెవివి శర్మ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
17 జూలై 2025


# కేంద్ర మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 16 :** ఆసిఫాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు & రోడ్డు రవాణా రహదారుల శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష్ మల్హోత్రా. స్థానిక ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే. కేంద్ర మంత్రికి పూల మొక్కను బహూకరించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం లో భాగంగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా గారితో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు. మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే,అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఏ ఎస్ పి. చిత్త రంజన్. పాల్గొన్నారు అనంతరం కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్. పట్టణ కేంద్రంలోని గ్రంధాలయాన్ని సందర్శించి విద్యార్థుల తో వారు చదువుతున్న విద్య గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంత్రి. నీ.నియోజక వర్గం లోని పలు సమస్యలు, అభివృద్ధి కి సంబందించిన పనుల పురోగతి,పెండింగ్ పనులను గురించి, రోడ్ల రవాణా, నిరుద్యోగ, పలు సమస్యల గురించి మంత్రి ఎమ్మెల్యే కోవ లక్ష్మి చెప్పారు. అనంతరం మంత్రి. ఎమ్మెల్యే లు,అధికారులు ఆసిఫాబాద్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, తుంపల్లి గ్రామం లో సందర్శించి ఇంటింటికి నల్లా, రోడ్లు పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులు ఆసిఫాబాద్ నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తానని కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తి గా ఉంటుందని చెప్పారు. అనంతరం కలెక్టర్. కార్యాలయం లో ఆసిఫాబాద్ జిల్లా లో జరిగిన, జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమ కేంద్ర ప్రభుత్వ నిధులు, పెండింగ్ బిల్లులు రోడ్ల రవాణా గురించి వివిధ శాఖల సంబంధించిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# డీకే.అరుణమ్మ ఆధ్వర్యంలో బిజెపిలోకి భారీ చేరికలు

## అజ్జకోలులో సిసి రోడ్ల ప్రారంభోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 16 :** దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం అజ్జకొల్లులో బుధవారం సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మ, పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి లుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కావలి శివ తన అనుచరులు, నర్సింగాపూర్ యువకులు, మదనాపురం కు చెందిన యువకులు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డి.కే అరుణమ్మ సమక్షంలో పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి మరియు దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో కలిసిన వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ చేసే అవినీతిని మరియు అమలు చేయని హామీలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎప్పుడు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కొరారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు ఘనంగా స్వాగతం పలికి పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, కో-కన్వీనర్ భరత్ భూషణ్,మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాధవ రెడ్డి, వనపర్తి జిల్లా మున్సిపల్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి , సుగ్గిరెడ్డి వెంకట్ రెడ్డి, బిట్లీ రాజశేఖర్, ముఖ్య నాయకులు నవీన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,విక్రమ్, బుచ్చిరెడ్డి. రాజగోపాల్ రెడ్డి, ఫరూక్ నాతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అధికారులు అందుబాటులో ఉండాలి

- వారంలో రెండు రోజులు ప్రజావాణి : ఎమ్మెల్యే బిఎల్ఆర్
- గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ : డిఎస్పీ రాజశేఖర్ రాజు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, శనివారం ప్రజా సమస్యల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహింస్తున్నామని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మరియు డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. రానన్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని, విష వ్యాధులు సోకకుండా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి 5 వార్డుల చొప్పున డ్రైనేజీ పూడిక తీత పనులు నిర్వహిస్తామని, విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వసతిగృహాలు, గురుకులాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారికోసం మౌలిక వసతుల కల్పన చేయనున్నట్టు తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నందిపాడు, చింతపల్లి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు కొద్దిరోజులలోనే ప్రారంభం అవుతున్నాయని, కొన్ని సాంకేతిక సమస్యల కారణం తో పనులు ఆలస్యం అయ్యాయని తెలియజేశారు. భూభారతిలో అన్ని భూ సమస్యలు పరిష్కరిస్తామని, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని, ఇంకా అర్హులను గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. రేషన్ కార్డులు పెరిగినందున బియ్యం తీసుకునేందుకు ఇబ్బందులు లేకుండా మరి కొన్ని కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, మీ సలహాలు సూచనలు ఏమి ఉన్నా తెలియజేయాలని,మన ఉరి అభివృద్ధి కోసం మనం అందరం కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలో గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ పరికరాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించ ున్నట్టు తెలియజేశారు. అర్ధరాత్రి 11 తర్వాత రోడ్లపైకి వచ్చేవారు గుర్తింపు పత్రాలు కలిగి ఉండాలని, లేనిచో పోలీస్ వారు తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. పట్టణంలో శాంతి భద్రత కోసం పలు చోట్ల నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలలో తల దూర్చుతూ రౌడీయిజం చేస్తున్న వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన

## బీసీ రిజర్వేషన్ బిల్లు తక్షణమే షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి, పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే, 2025లో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం, బీసీలకు 50% విద్యా, ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చేగొండి మురళి, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, అమరారపు పున్నయ్య, తాళ్ల వెంకన్న, పరికె భరత్ శీను, సత్యం, సూరయ్య నాగేశ్వరరావు, కృష్ణమూర్తి జయప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై రైతుల ధర్నా

## మద్దతు తెలిపిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా:లి విత్తన పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు ఐజ మండలం బింగిదొడ్డి స్టేజ్ దగ్గర రైతులు పెద్ద ఎత్తున చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టిన వారికి మద్దతుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ చేరుకొని రైతుల పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన




**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్):** పట్టణంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో బుధవారం గృహహింస చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... మహిళా చట్టాలు, గృహహింస చట్టంపై, మహిళలు అవగాహన కలిగి ఉండాలని. మహిళలపై జరుగుతున్న దాడులు శరీరకంగా, మానసికంగా, అరికట్టాలంటే మహిళలలో చైతన్యం రావాలన్నారు. గృహ హింస, దిశా చట్టం, సఖి సెంటర్, శిక్షల గురించి వివరించారు. రాజ్యంగం ప్రసాదించిన హక్కుల గురించి తెలుసుకొని బాధ్యతతో నడుచుకుంటూ సమాజంలో మంచి పౌరులుగా రాణించలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్,ఏ జి పి సత్యం, ఉపాధ్యక్షులు నలినీకాంత్, ఎంపీడీవో సరోజ, కారుకూరి సురేందర్, శ్రీధర్, అదనపు ఎస్ ఐ వై రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ




**నేటి సాక్షి,వేమనపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదవారి సొంత ఇంటి కళను సాకారం చేస్తూ నీల్వాయి గ్రామానికి చెందిన అల్లూరి సుధారాణి,సాహేరాబాను,జెల్ల సుజాత లకు మొదటి విడత బెస్మెంట్ బిల్లు రూ.లక్ష రూపాయిల చొప్పున చెక్కులను బుధవారం మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్,ఎంపీడీఓ కుమారస్వామి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి మధు,ఏపీవో మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు..

## ఆందోళన చెందుతున్న రైతులు..



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా లో మే నెలలో ముందస్తు వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సాగుకు సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా జూన్ నెలలో వేరుశనగ కంది, ఉల్లి, కొర్ర, సజ్జ, పత్తి, ఆముదాలు సాగు చేశారు సాగు చేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడకపోవడంతో వేసిన పంటలు వాడి పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఎండలు కూడా పెరగడంతో మొలచిన మొలకలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరాకు 10 వేలు నుండి 20వేల రూపాయల వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కావున వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
గురువారం
17 జూలై 2025

# నాలా అనుమతులు లేకుండా ప్లాటు చేస్తున్నారు

**కలెక్టర్కు తహసిల్దార్ వినతి-మాదిగ సంక్షేమ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాదిగ**

**నేటి సాక్షి, నారాయణపేట, జులై 16 :** వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ చేయకుండగా డీటీసీపీ అప్రూవల్ లేకుండాగా ప్లాట్లకు అనుమతులు ఇస్తున్నారని మాదిగ సంక్షేమ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాదిగ అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలాంటి పనులు చెల్లించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వేసిన ప్లాట్ల వెంచర్ను గుంటలుగా రిజిస్ట్రేషన్ చేయరాదని మరియు అక్రమ వెంచర్ను తొలగించవలసిందిగా కోరుతూ పై విషయము పురస్కరించుకొని తమరితో చేయమనవి ఏమనగా మా మా గ్రామం ఎల్లిగండ్ల మండలం మరికల్ జిల్లా నారాయణపేట మా యొక్క ఎలిగండ్ల గ్రామ పరిధిలో రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో అక్రమంగా డిటిసిపి అప్రూవల్ లేకుండా నాల కన్వర్షన్ చేయకుండాగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో లే అవుట్ ను అక్రమ వెంచర్ను ఏర్పాటు చేయడం జరిగింది (ఎస్సీ కమ్యూనిటీ హాల్ ముందు గల రోడ్డు పక్కన) భూమిలో ఒక ఎకరం ల్యాండ్ లో ప్రభుత్వా నిబంధనల ప్రకారం ప్లాట్లు లేఔట్ ఏర్పాటు చేయాలంటే 33 ఫీట్ల రోడ్ల కోసం 30% భూమిని కేటాయించాలి మరియు 10% ల్యాండ్ పార్కుకి కేటాయించి మిగతా 60% భూమిని మాత్రమే ప్లాట్లుగా లేఅవుట్ వెంచర్ వేసుకోవచ్చు అందులో డ్రైనేజీ వ్యవస్థ మరియు విద్యుత్ ఇంకా మిగతా ఏర్పాట్లు చేసి ప్రభుత్వానికి పన్ను చెల్లించి నిబంధనల మే-రకు లేఔట్ వెంచర్లు ఏర్పాటు చేయాలి కానీ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను ఏర్పాటు చేయడం జరిగింది మా గ్రామంలో ఇట్టి ప్లాట్లు గుంటలు చొప్పున అమ్మి సొమ్ము చేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడం జరిగింది ఇలా గుంటలుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొన్న ప్లాట్లకు గ్రామపంచాయతీ గృహాలు నిర్మించుకోవడానికి అనుమతులు కూడా ఇవ్వదు ఇలా గుంటలుగా కొన్న ప్లాట్ల యజమానులు తర్వాత ఇబ్బందులకు కూడా గురి అవుతారు అనుమతులు రాక కావున ఇట్టి ప్లాట్లను రెండు గుంటలుగా మూడు గుంటలుగా ఐదుగుంటలుగా రిజిస్ట్రేషన్ చేయవద్దని ప్రభుత్వ నిబంధన ప్రకారం రెవిన్యూ చట్టాల ప్రకారం మాత్రమే వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేయాలి మరికల్ మండల తహసిల్దార్ గారి దృష్టికి తీసుకురావడం తోపాటు ఇట్టి అక్రమ లేఔట్ వెంచర్లు తొలగించి ప్రభుత్వ రాబడి కి గ్రామపంచాయతీ ఆదాయానికి నష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నాం.



# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



**నేటి సాక్షి, బెజ్జంకి:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు పశువులకు వాడే మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జంకి మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన ఎగోళం రాజేశం తండ్రి దుర్గయ్య, వయసు 39, ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండేవాడు. గ్రామంలో ఉ ఒడడానికి ఇల్లు కట్టుకొగా అప్పులు ఎక్కువగా అయ్యాయని ఎలా తీర్చాలో తెలియక గత ఆరు నెలలుగా మద్యం తాగుతూ మద్యానికి బానిస అయి మంగళవారం రోజున రాత్రి 8 గంటల సమయంలో పశువులకు వాడే మందు తాగాడని వెంటనే గమనించిన బంధువులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9:30 గంటలకు చనిపోయాడని మృతుని అన్న ఎగోళం మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఘనంగా కార్మిక నాయకుని పుట్టినరోజు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 16 :** 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు 60 వపుట్టినరోజు వేడుకలు మరికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు నారాయణపేట సర్కిల్ మరియు నారాయణపేట డివిజన్ 1104 యూనియన్ కార్మికులు పాల్గొన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు మరికల్ సేక్షన్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, అడిషనల్ సెక్రటరీ జీ.రవీంద్రచారీ , డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయాక్, అడిషనల్ సెక్రటరీ మధుసుధన్ గౌడ్ డివిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# భక్తులను ఆకట్టుకున్న ద్రౌపది స్వయంవరం ఘట్టం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని చుట్టు గుంట రామపురంలో జరుగుతున్న మహాభారత వార్షిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం భాగవతారిని అనసూయ ద్రౌపదీతల్లి స్వయంవరం ఘట్టాన్ని ప్రేక్షకుల కన్నులు కట్టినట్లు లయబద్ధంగా నాట్యం చేస్తూ గానంతో వివరించారు పాంచాల రాజు తన పుత్రికద్రౌపతి మాత స్వయంవరాన్ని పాంచాల రాజు ద్రౌపదీమాత స్వయం వరాన్ని ప్రపంచ దేశాలకు చాటారు ప్రపంచ దేశాల నుంచి రాజులు రారాజులు స్వయంవరానికి ఇచ్చేశారు అర్జునుడు బ్రాహ్మణ అవతారంలో స్వయంవరానికి చేశారు ఆ స్వయంవరంలో అర్జునుడు మత్స్య యంత్రాన్ని పడగొట్టడం ద్రౌపదిమాతన తీసుకెళ్లడం వివాహం చేసుకోవడం వంటి ఘట్టాలను ప్రేక్షకులకు కన్నులు కట్టినట్లు వర్ణించారు ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అమ్మవారి దర్శనానంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు

# మహిళలకు రూ.2,500 హామీ ఏమైంది?

**బిఆర్ఎస్ కేటదొడ్డి మండల సీనియర్ నాయకుడు నక్క రవి**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందన్ని టి దొడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క రవి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళలకు 2500 తమ అకౌంట్లో జమ చేస్తామన్న మాట ఇప్పటివరకు మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా పాలన ప్రభుత్వమైతే వెంటనే ప్రతి మహిళలకు 2500 మహిళ అకౌంట్ లో జమ చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీచేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సవాల్ విసిరారు మీ మాటలన్నీ మాయమాటలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన మీడియాతో అన్నారు

# సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచుదాం

- రసాయనిక ఎరువులు వద్దు
- సేంద్రియ ఎరువులు ముద్దు
- అధిక దిగుబడులు సాధిద్దాం




**నేటి సాక్షి న్యూస్:** రసాయన ఎరువులు వద్దని సేంద్రియ ఎరువులు ముద్దని.. సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ప్రతినిధులు అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కొత్తపల్లె గువ్వల కుంట గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ ఏ యస్ యం బాబు,మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రభాకర్ నాయుడు, రామ్మోహన్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొని రైతు సోదరులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన భూసారం దెబ్బతిని వాతావరణం కలుషితమవుతుందని వారు గుర్తు చేశారు. తద్వారా పంటలకు చీడపురుగులు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోతుంది అని పేర్కొన్నారు సేంద్రియ ఎరువులో వాడటం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు . వరి పంటకు సంబంధించిన గడ్డి మందులు క్లోజాల్,⁼ంలెర్ ఏ ఫ్లస్, వాల్మీస్, గ్లూఫరీన్, వీటికి సంబంధించిన మందుల గురించి వివరించడంతోపాటు అవి ఏ మోతాదులో ఏ సమయంలో పిచికారి చేయాలో వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమంలో నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరిగిందన్నారు వీటి ప్రభావం వల్ల మనకు తెలియ కుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవుల పైన పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకుని భూమికున్న సహజ గుణాలు మరియు ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షమిస్తుందన్నారు తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమై భారం కూడా పడుతుందన్నారు వినూత్న ఆగ్రోటెక్ సంస్థ గత రెండు సంవత్సరాలుగా సేంద్రియ జీవన ఎరువులు అందిస్తుందన్నారు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవు తుందన్నారు.పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ

**మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు**



**నేటి సాక్షి జిన్నారం:** రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109 భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బుధవారం మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వివరించారు. ఈ భూములు గత కొన్ని దశాబ్దాలుగా రైతుల వినియోగంలో ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో సరైన నమోదు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో వారు అన్యాయానికి గురవుతున్నారని గోవర్ధన్ రెడ్డి హరీష్ రావుకు వివరించారు. రైతులకు నష్టపరిహారం అందక, రైతులు తమ జీవనాధారాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన హరీష్ రావు, సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యకు తగిన పరిష్కారం తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, నాయకులు చంద్రారెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా స్థలం స్వాధీనం చేసుకున్న జిల్లా క్రీడాశాఖ



**నేటి సాక్షి జిన్నారం :** గత కొన్ని సంవత్సరాలనుండి కబ్జాకు గురైన క్రీడా స్థల ప్రాంగణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డి జిల్లా క్రీడా శాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారుల సంయుక్త సహకారంతో బుధవారం స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 254లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం 3వ తేదీ జూలై 2015 లో 4.24 గుంటల స్థలాన్ని కేటాయించి,9 జూన్ 2017లో క్రీడాశాఖ అధికారులు పంచనామా చేసి ఆ స్థలాన్ని క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేశారు. అయితే ఇట్టి స్థలం తమదే అంటూ కొందరు వ్యక్తులు కోర్టుని ఆశ్రయించడంతో, కోర్టు అట్టి స్థలంపై పూర్తి హక్కులు క్రీడాశాఖ కే చెందుతుందని తీర్పు ఇవ్వడంతో బుధవారం ఉదయం క్రీడాశాఖ అధికారులు క్రీడాస్థల ప్రాంగణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం 2 కోట్ల 65 లక్షల రూపాయలను కేటాయించినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రీడా ప్రాంగణానికి మహాత్మా గాంధి క్రీడా ప్రాంగణం అని నామకరణం చేసినట్లు, అలాగే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన పనులు ప్రారంభించనునట్లు క్రీడాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి కాశిం బేగ్, సీనియర్ అసిస్టెంట్ అభినవ్ కుమార్, బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, జిన్నారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ, మున్సిపల్ ఆర్ఓ నరసింహులు, ఎస్ఐ లు దశరథ, కిష్టా రెడ్డి, వార్డు ఆఫీసర్స్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు..సీడ్ కంపెనీల తీరుపై తీవ్ర ఆగ్రహం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సీడ్ పత్తి కంపెనీలు, ఆర్గనైజర్లను నమ్మి పత్తి పంటను సాగు చేస్తే కేవలం రెండు క్వింటాళ్ల వరకే కొంటామని కొర్రీలు పెడుతూ ఎంతో వ్యయ ప్రయాసాల కోర్చి పంట పండిస్తున్న తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీడ్ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామా స్టేజిలో అయిజ టు గద్వాల్ రోడ్ పై బైఠాయించి రైతులు పెద్ద ఎత్తున చేరుకుని రోడ్డుపై బైఠాయించడంతో ఇరువైపులా భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది. తమకు న్యాయం జరిగేంతవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.

### మొహం చాటేసిన వర్షాలు.. ఎండుతున్న పంటలు

సీడ్ కంపెనీలకు మధ్యవర్తులుగా ఉన్న సీడ్ పత్తి ఆర్గనైజర్లు ఒక్క ఎకరాకు 2 క్వింటాలు విత్తనాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ని క్వింటాలు పంట దిగుబడి వస్తే అన్ని క్వింటాళ్లు కొనేవారని, ఇప్పుడు కొనమని సీడు ఆర్గనైజర్లు చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సీడ్ పత్తి కంపెనీలు ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలన్నారు. అధిక సంఖ్యలో రైతులు ధర్నా చేపట్టడంతో స్తంభించిన ట్రాఫిక్ దాదాపుగా మూడు కిలోమీటర్లు వరకు వాహనాలు నిలిచిపోయాయి.

### 2 క్వింటాలు విత్తనాలు కొనుగోలు చేస్తాం

సీడ్ పత్తి విత్తనాలు ఎకరాకు నాలుగు నుండి ఐదు కింటాలు పంట వస్తుంది కానీ ఆర్గనైజర్లు ఇప్పుడు ఎకరాకు 2 క్వింటాలు విత్తనాలు కొనుగోలు చేస్తామని అంతకన్నా ఎక్కువ పండితే మేం కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు, ఆర్గనైజర్ల సూచనతో కొంతమంది రైతులు తమ పంటను పెరికేయడం జరిగింది. పంటలో దిగుబడి వస్తే వాటిని మేము ఏం చేసుకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### తమ పొట్ట కొట్టాలని చూస్తున్నారు

వేరే కంపెనీలకు అమ్ముకునే అవకాశం సైతం లేదని, సీడ్ కంపెనీలు ఇచ్చిన మాట ప్రకారం సాగు చేసిన పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటు ఎమ్మార్వో సైతం ఆందోళన దారులని శాంతింపజేసినప్పటికీ మాకు ఖచ్చితమైన హామీ వచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని రైతులు ఖరాకండిగా తెలిపారు. సాగు చేసిన స్టైరైల్ పత్తి విత్తనాలను కొనాలని అందుకు కంపెనీలు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో సీడ్ సాగు విస్తీర్ణం తగ్గించి కర్ణాటకలోని గజేంద్ర గడ్డిలో సీడ్ కంపెనీలు సాగుకి ముగ్గు చూపుతో తమ పొట్ట కొట్టాలని చూస్తున్నారని రైతులు అన్నారు.

### జి ఎం ఎస్ సాగు పై కొర్రీలు

జీఎంఎస్ పంటను కంపెనీల సూచన మేరకే సాగు చేశామని, ఇప్పటికే పూత దశలో ఉండి కాయలు పడుతున్నాయని, ఇలాంటి పరిస్థితులలో కంపెనీలు విత్తనాలు కొనక్కుంటే మాకు చావే శరణ్యమని అని రైతుల వాపోతున్నారు. జిల్లాలో 32000 ఎకరాల పత్తి పంట సాగు చేస్తున్నామని వేల కుటుంబాలు రోడ్డున పడతాయని, ఎంతో ఆర్థిక ఇబ్బందులను సైతం ఎదుర్కొని పంటను సాగు చేస్తున్నామని గత సంవత్సరంలో పండించిన పంటకు నేటికీ బిల్లులు రాలేదని, ఇంత ఇబ్బందుల్లో ఉన్న తమను కంపెనీలు మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సమంజసం కాదని రైతులు తెలిపారు.

# పార్ట్ టైమ్ ఎమ్మెల్యేనా...ఫుల్ టైమ్ ఎమ్మెల్యేనా..?

### టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి రామగుండం పరిసరాల్లో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణల వర్షం కురిపించిన ఆయన, రామగుండంలో ప్రజాస్వామ్య పద్ధతులు తుంగలో తొక్కబడ్డాయని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండంకు పార్ట్ టైమ్ ఎమ్మెల్యేనా... ఫుల్ టైమ్ ఎమ్మెల్యేనా..? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే కిందిస్థాయి నాయకులు రెచ్చిపోతూ హద్దులు మీరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో గోదావరి నది నిండుకుండలా ఉప్పొంగేదని, కానీ కాంగ్రెస్ హయాంలో గోదావరి ఎడారిగా మారిపోయిందని విమర్శించారు. బూడిదలో కూడా కమిషన్లు వస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ పార్టీ ర్యాలీలకు ఆంక్షలు విధిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవని ప్రశ్నించారు. పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు క్వాటర్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, ఇప్పటి వరకు ఎన్ని క్వాటర్లు కట్టించారో తెలపాలని డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో ఇళ్లను కూల్చివేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదు. మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు పెంచుతామన్న పెన్షన్ ఇప్పటి వరకు పెరగలేదని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండంలో అరాచక పాలన కొనసాగుతోందని, హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరు మాట్లాడినా దాడులకు పాల్పడుతున్నారు, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీకి లేదని ఆరోపించిన ఆయన, ఇప్పటి వరకు ఇందిరమ్మ గృహాలు ఎన్ని ఇచ్చారో, రామగుండానికి ఎంత నిధులు మంజూరు చేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రామగుండంలో స్కాములు, కూల్చివేతలు తప్ప అభివృద్ధి ఏమీ కనిపించడం లేదు అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. రైతులకు భరోసాగా కెసిఆర్ ప్రభుత్వం నిలిచిందని, గడచిన 18 నెలలుగా రామగుండంలో అరాచక పాలన కొనసాగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి జులై 16 :** ఎమ్మెల్యే మాధవరెడ్డి కొబ్బరికాయలు కొట్టే పనులన్నీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పనులే, ఫ్యాక్స్ ఛైర్మెన్ చెట్టుపెల్లి మురళీధర్. స్థానిక ఎన్నికల్లో ప్రతి BRS కార్యకర్త కష్టపడి పనిచేస్తే MPP, ZPTC స్థానాలు మనవే మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ నల్లబెల్లి మండల కేంద్రంలో లేంకాలపెల్లి BRS పార్టీ MPTC పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది.. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని , ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ హాజరై మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఇప్పుడిప్పుడే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుందన్నారు..మార్పు మార్పు అని నమ్మిన ప్రజలు ఎరువు బస్తాల కోసం రోడ్లపై బారులు తీరడం కనబడుతుందన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన వందల కోట్ల పనులకు కొబ్బరికాయలు కాయలు కొట్టడం తప్ప ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడిచిన స్వంతంగా ఒక్క మండలానికి కోటి రూపాయల నిధులు తేలేదన్నారు..స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నల్లబెల్లి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు మావేనని మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాని అన్నారు..సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ బాద్యులు గందే శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, గూగులోతు సారయ్య, బొట్ల పవన్, లెంకపెల్లి, ముచ్చింపుల, తండా, దస్తగిరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు, పార్టీ అనుబంధ సంఘాల బాద్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లక్కీ స్కీం పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** లక్కీ స్కీం...అధిక వడ్డీల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలు వెల్లడించారు...పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బండి సంధ్య, అకిరాలు తమ తోటి మహిళలకు అధిక వడ్డీ ఆశ చూపి, 9 మంది బాధితుల నుంచి రూ.32 లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడినట్లు తెలిపారు. వారి వద్ద నుండి పలు డాక్యుమెంట్లు బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అధిక వడ్డీలు, లక్కీ స్కీంల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సూచించారు. లక్కీ స్కీములు, చిట్టిల పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ మోతీ రామ్, ఎస్ఐ సైదిరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు బహుకరణ



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) జూలై 16 :** కర్లపాలెం పంచాయతీ ఎంవిరాజుపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు హైదరాబాద్ వలి సహకారంతో 12 కుర్చీలు,1 ఇనుప రాక్ ను గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్ బాష , సయ్యద్ రఫీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష,పఠాన్ కరిముల్లా ఖాన్,షేక్ మస్తాన్,షేక్ నబి,షేక్ సుభాని,పఠాన్ నూరుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి.. అండగా ఉంటా..!

### చెవిరెడ్డి బిడ్డలకు జగనన్న భరోసా



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** అక్రమ కేసులు పెట్టారు.. జైలుకు పంపారని అధైర్య పడకండి.. అండగా నేనున్నాను.. భాస్కర్ నా సొంత మనిషి.. ఈ దొంగ కేసులు ఏమీ చేయలేవు..”అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెవిరెడ్డి బిడ్డలకు భరోసా కల్పించారు. విజయవాడలోని తాడేపల్లి నివాసంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు జగనన్నను కలిశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం, అదే కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నిందితునిగా చేర్చడం వంటి అంశాలపై చర్చించిన జగన్ మీరు ధైర్యంగా ఉండండి, న్యాయ పరంగా పోరాడుదాం.. మీకు నేను, పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. మీరే మా ధైర్యం, మీ మాటే మాకు బలం, మీ పోరాటమే మాకు స్ఫూర్తి జగనన్న.. అంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు బదులివ్వడంతో జగనన్న వారి భుజం తట్టి చిరునవ్వులు చిందించారు.

# అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండండి

### అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పులివర్తి నాని.



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిన్నరామాపురం పంచాయతీ పరిధిలోని అటవీ సమీప ప్రాంతాలలో ఏనుగుల గుంపులను అడవిలోకి తరమండి రైతుల పంట పొలాలను నష్టం కలిగించకుండా వారికి ఇబ్బందులు లేకుండా చూడండి.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం త్వరితగతంగా అందే విధంగా చర్యలు తీసుకోండి.చంద్రగిరి మండలంలోని చిన్న రామాపురం పంచాయతీ పరిధిలో పంట పొలాలపై ఏనుగుల దాడులను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. కొద్దిరోజుల వరకు ఆ ప్రాంతాల్లో సంచరిస్తూ ఏనుగులను పంట పొలాల వైపు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.... పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని త్వరితగతంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.